
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 1 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 206 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఏపీ సర్కార్ కీలక ప్రకటన

**ఆ 51 మండలాలు.. కరువు**

**37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడి**

**14 మండలాల్లో కరువు ప్రభావం**

ప్రజాజ్యోతి అమరావతి

గత ఏడాది ఏపీలో సాధారణ స్థాయిలో కూడా వర్షాలు పడలేదు.. అయితే గత జగన్ ప్రభుత్వం మాత్రం కరువు మండలాలను ప్రకటించడంలో నిర్లక్ష్యం చేసింది. మొక్కుబడిగా కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకుంది. రైతుల ఇబ్బందులను, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం కరువు మండలాలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే కరువు మండలాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ - మిగతా3లో

## ఈసారి కడపలో మహానాడు

- ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్
- కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ
- భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలిసికట్టుగా ముందుకుసాగాలని సూచన
- జూన్ నుంచి పార్టీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- 3సార్లు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఆదిరెడ్డికి ప్రత్యేక అభినందన
- అలకలు వద్దు.. కష్టపడి పనిచేయండి
- ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి



ప్రజాజ్యోతి యలమంచిలి/అనకాపల్లి

యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జూన్ నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెన్షన్లు, అన్నక్యాంటీన్, స్టీల్ సిటీ, ఎన్టీపీసీ, బల్క్ డ్రగ్ పార్కు వంటి విజయగాధలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. చేసిన పనులు చెప్పుకోకపోతే ప్రత్యర్థులు చెప్పే అబద్ధాలు జనంలోకి వెళతాయని, ఈ విషయంలో పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఇటీవల నేను డిల్లీలో ఒక ఫంక్షన్ కు వెళ్లాను. అక్కడ మన సభ్యత్వం గురించే చర్చ జరుగుతోంది. మేం 5 లక్షలు కూడా చేయలేకపోతున్నాం, మీరు కోటి సభ్యత్వాలు ఎలా చేశారని అడిగారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాం నుంచి సభ్యత్వం మనకు ఒక ఎమోషన్. యలమంచిలి - మిగతా3లో



ప్రాణత్యాగానికైనా
## సిద్ధమే

- ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ
- అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- అలాంటి వారి ఉచ్చులో పడవద్దు
- బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుంది
- రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరు
- అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధం

## చట్టబద్ధపాలన లేదు



- ఏపీలో కక్ష రాజకీయాలకు బలవుతున్న బడుగు, బలహీన వర్గాలు
- "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి
- వైఎస్సార్‌సీపీ కార్యకర్తలమీద, నాయకులమీద దాడులు పరిపాటిగా మారాయి
- రక్షణ కల్పించాల్సిన పోలీసుల్లో కొందరు అధికారపార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారు
- రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయి

ప్రజాజ్యోతి గుంటూరు

కూటమి పాలనలో రాజకీయ ఆధిపత్యం కోసం టీడీపీ చేస్తున్న అరాచకాలను, అఘాయిత్యాలను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మళ్లీ పగడ విప్పిన ఫ్యాక్షన్ రాజకీయానికి.. తాజాగా రాప్తాడులో బలైన వైఎస్సార్సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఉదంతంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఏపీలో చట్టబద్ధపాలన లేదు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలమీద, నాయకులమీద దాడులు పరిపాటిగా మారాయి. రక్షణ కల్పించాల్సిన పోలీసుల్లో కొందరు అధికారపార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారు. రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయి. బడుగు, బలహీన వర్గాల వారిని కక్ష రాజకీయాలకు బలిచేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారాయన. రామగిరి మండల ఉప ఎన్నికల్లో జరిగిన అరాచకాల వెనుక పోలీసుల వైఫల్యం తీవ్రంగా ఉంది. రామగిరిలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు టీడీపీ నేతల దౌర్జన్యాలతో భయభ్రాంతులకు గురై ఎన్నికలను బహిష్కరించారు. అయినా పోలీసులు అధికార పార్టీకి వంతపాడుతూ పైగా వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గం. లింగమయ్య కుటుంబానికి అండగా.. .. కురబ లింగమయ్య హత్యను - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

- వరంగల్ అగ్ర నేత రేణుక మృతి
- వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది.
- దంతేవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురుకాల్పులు
- ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్

## సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం..

**కుప్పం గంగమ్మ టెంపుల్ పాలకమండలి ఆలయ కమిటీ నియామకం**

**చైర్మన్‌తో కలిపి 11 మందితో కమిటీని ఏర్పాటు**

**బీఎంకే రవిచంద్ర బాబు చైర్మన్‌గా, మరో 10 మందిని సభ్యులు**

**చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమైన టెంపుల్ కావడంతో స్వయంగా కమిటీని ఎంపిక చేశారు.**

ప్రజాజ్యోతి చిత్తూరు

కుప్పం గంగమ్మ టెంపుల్ పాలకమండలి కమిటీని సీఎం చంద్రబాబు నియమించారు. చైర్మన్‌తో కలిపి 11 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. బీఎంకే రవిచంద్ర బాబు చైర్మన్‌గా, మరో 10 మందిని సభ్యులుగా నియమించారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రెండేళ్ల పాటు కుప్పంలో రవిచంద్ర అన్నా క్యాంటీన్‌ను నిర్వహించారు. గత జగన్ ప్రభుత్వ దాష్టీకాలను ఎదిరించి అన్నా క్యాంటీన్‌ను రవిచంద్ర నిర్వహించారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమైన టెంపుల్ కావడంతో - మిగతా3లో



## అక్రమ మైనింగ్ కేసులో కాకాని అరెస్టు?



- బెయిల్ రాకుండా.. కాకాణిపై కూటమి ప్రభుత్వం కుట్ర
- నెల్లూరులో కార్యకర్తలతో అందుబాటులో ఉన్నన్ని పోలీసులు నోటీసులు ఇవ్వని పోలీసులు..
- ప్రధాన అనుచరుడు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఈ కేసులో ఏ వన్ ముద్దాయి

ప్రజాజ్యోతి నెల్లూరు


సర్వేపల్లి నియోజకవర్గం తాటిపర్తి గ్రామంలో అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసులు జారీజైపోగా ఆయన లేకపోవడంతో ఆయన ఇంటికి నెల్లూరులోనూ, హైదరాబాదులోనూ అంటించారు, ఆయన ప్రధాన అనుచరుడు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఈ కేసులో ఏ వన్ ముద్దాయిగా నెల్లూరు పోలీసులు చేర్చారు. కానీ ఆయన అప్రూవల్ గా మార్గంతో తెలుగుదేశం నాయకులకు అక్రమ మైనింగ్ - మిగతా3లో

## 2029లోనూ మోదీనే ప్రధాని

- "మోదీనే మా నేత. అలాగే ఆయన కొనసాగుతారు
- మన సంస్కృతిలో తండ్రి బతికుండగా వారసుని గురించి మాట్లాడం.
- మోదీకి వారసుడిని అన్వేషించాల్సిన అవసరమే లేదు
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్



# ఇక ఏడాదికి రెండు సార్లు పరీక్షలు



**న్యూఢిల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్-సీబీఎస్ఈ విద్యార్థులకు షాకిచ్చేలా నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి 10 నుంచి ఇంటర్ వరకు కొత్త సిలబస్‌ను విడుదల చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు మారిన పాఠాలను బోర్డు అకాడమిక్ వెబ్ సైట్‌లో చూడవచ్చు. అయితే 10వ తరగతి విద్యార్థులకు ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి సీబీఎస్ఈ కొత్త సిలబస్‌ను ముద్రించినట్టు తెలిపింది. ఇకపై పదో తరగతి పరీక్షలు ఏడాదికి రెండుసార్లు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి ఒకసారి, ఏప్రిల్‌లో మరోసారి విద్యార్థులు పరీక్షలు రాసే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. 2026 ఫిబ్రవరి 17న బోర్డు ఎగ్జామ్స్ రాయాల్సి ఉంటుందని తెలిపింది. పదో తరగతి పరీక్షలో 80 మార్కులకు ఉంటుంది. మిగిలిన 20 మార్కులు అంతర్గత మదింపుకు ఆధారంగా కేటాయిస్తారు. ప్రతి పరీక్షలో కనీసం 33 మార్కులు విద్యార్థులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఒకప్పుడు మార్కులు ఇచ్చేవారు. దానికి అనుగుణంగా 9 పాయింట్ల గ్రేడ్ విధానాన్ని అమలు చేయనుంది. ఇంటర్‌లో 9 పాయింట్ల గ్రేడ్ విధానం అమలుకానుంది. ఇంటర్ విద్యార్థులకు మాత్రం ఏడాదికి ఒక్కసారి పరీక్షలు రాయనున్నారు. సీబీఎస్ఈ ఇంటర్ సెకండ్ ఇయర్ బోర్డు పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభమవుతాయని తెలిపింది. దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు హాజరవుతారని బోర్డు ఓ అంచనా వేసింది. 9 నుంచి ఇంటర్ వరకు అకాడమిక్ కంటెంట్, పరీక్షల సిలబస్, అభ్యసన ఫలితాలు, సిఫార్సు చేసిన బోధనా పద్ధతులు, పాఠ్య ప్రణాళిక సమగ్ర మార్గదర్శకాలను అందిస్తుందని డైరెక్టర్ వెల్లడించారు. భాషా సబ్జెక్టులపై స్పష్టత ఇచ్చింది సీబీఎస్ఈ. టెన్త్‌లో ఇంగ్లీష్ లేదా హిందీ భాషలను ఎంచుకోవాలని స్పష్టం చేసింది. తొమ్మిది లేదా 10వ తరగతిలో ఈ రెండు భాషల్లో ఒక దాన్ని విద్యార్థులు ఎంచుకోవాలి. ఈ మార్పులు విద్యార్థులు తమ ఆలోచనా సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఆవిష్కరణాత్మకంగా, సృజనాత్మకంగా, సాంకేతికంగా కూడా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందన్నది బోర్డు మాట. ఇంటర్ ఫస్టియర్ పరీక్ష తర్వాత బోర్డు ఉత్తీర్ణత పత్రాలను జారీ చేయదు. విద్యార్థులు రెండో పరీక్షకు హాజరు కాకపోతే 11వ తరగతి ప్రవేశానికి డిజిలాకర్ ద్వారా అందించిన పని తీరు వివరాలు ఉపయోగించుకోవాలి. రెండో పరీక్ష ఫలితం వచ్చిన తర్వాతే ఉత్తీర్ణత సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో విజయం సాధించిన వారిని 12వ తరగతిలో చేర్చుకోవచ్చు. కాకపోతే సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాల ఆధారంగా వారి ప్రవేశాలను ఖరారు చేస్తామన్నారు. బోర్డు పరీక్షల కోసం పాఠశాలలు అభ్యర్థుల జాబితాలను సమర్పించినప్పుడు పరీక్ష ఫీజును అప్పుడు డిసైడ్ చేస్తామన్నారు. నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్- 2023లోని సిఫార్సుల ప్రకారం విభిన్న అభ్యసన అవసరాలను తీర్చడానికి సరళమైన బోధనా పద్ధతులను అమలు చేయాలని పాఠశాలలకు సీబీఎస్ఈ సూచించింది. అభ్యసనను మరింత ఆకర్షణీయంగా- అర్థవంతంగా చేయడానికి పాఠశాలలు ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, విచారణ-ఆధారిత విధానాలు, సాంకేతిక ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రస్తావించింది.

# ఏప్రిల్ 1 నుంచి మద్యం షాపులు బంద్




**భోపాల్ :** నవరాత్రులు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మైహార్ పట్టణంలో మాంసం, మద్యం విక్రయాలు తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను అతిక్రమిస్తే.. షాపుల లైసెన్స్ రద్దు చేస్తామని మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా హెచ్చరించింది. వసంత నవరాత్రులు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో అమ్మ వారి శక్తి పీఠాల్లో ఒకటి.. మైహార్. ఈ నవరాత్రులను ఈ పట్టణంలో తొమ్మిది రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తారు. పట్టణ వాసులు సైతం భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తారు. ఈ నేపథ్యంలో ఈ శక్తిపీఠాన్ని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది మైహార్ పట్టణానికి తరలి వస్తారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే రాష్ట్రంలోని భోపాల్, ఇండోర్‌లలో సైతం మాంసం షాపులను మూసి వేయనున్నారు. ఇక ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మైహార్‌తో సహా 17 పట్టణాల్లో మద్యం దుకాణాలను శాశ్వతంగా మూసి వేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా అమ్మవారి నవరాత్రులు నాలుగు సార్లు జరుపుకుంటారు. కానీ చాలా మందికి ఆశ్వయుజ మాసంలో వచ్చే శరన్నవరాత్రులు మాత్రమే తెలుసు. అంటే దసరా పండగ వేళ జరిగే నవరాత్రి వేడుకలు మాత్రమే తెలుసు. అయితే శరన్నవరాత్రులకు ఎంత ప్రాధాన్యత ఉందో.. చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు జరుపుకొనే వసంత నవరాత్రలకు అంతే ప్రాధాన్యం ఉంది. ఈ నేపథ్యంలో ఉగాది నాటి నుంచి వసంత నవరాత్రులు ప్రారంభమైనాయి. దీంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

## ఎవరీ నిధి తివారీ? ఏకంగా ప్రధాని మోదీ ప్రైవేట్ కార్యదర్శిగా

# యువ ఐఎఫ్ఎస్ అధికారిణి!



ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డీవోపీటీ) ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర క్యాబినెట్ నియమకాల కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించింది. 2014 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ అధికారిణి జనవరి 6, 2023 నుంచి ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. అంతకుముందు 2022లో పీఎంవోలో అండర్ సెక్రటరీగా చేరారు. గతంలో ఆమె విదేశాంగ మంత్రిత్వ శాఖలో అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో పనిచేశారు. ఈ నేపథ్యంలోనే ఆమె మోదీ ప్రైవేట్ కార్యదర్శిగా నియామకం జరిగింది. ఇక తివారీ పీఎంవోలో మూడు సంవత్సరాలకు పైగా పనిచేశారు. 2013లో సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి ముందు, ఆమె వారణాసిలో అసిస్టెంట్ కమిషనర్ (వాణిజ్య పన్ను విభాగంలో)గా పనిచేశారు. ఆ తర్వాత ఆమె ఉద్యోగంతో పాటు 2014 సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమై.. 96వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం నిధి ఈ పీఎంవోలో ప్రధానమంత్రి కార్యాలయం-పీఎంలో డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇదిలా ఉండగా, పీఎంవోలో చేరడానికి ముందు నిధి తివారీ విదేశాంగ మంత్రిత్వశాఖలోనూ పని చేశారు. ఆమె నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో ఉద్యోగం చేశారు. భారత్‌కు అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడంలో నిధి తివారీకి ఉన్న నైపుణ్యమే పీఎంవోలో కీలకపాత్ర పోషించే స్థాయికి చేరుకున్నారనేది అధికారిక వర్గాల సమాచారం. కాగా, ప్రధానమంత్రికి ఇప్పటివరకు ఇద్దరు ప్రైవేట్ కార్యదర్శులు ఉండగా..ఒకరు వివేక్ కుమార్ మరొకరు హార్దిక్ సతీశ్చంద్ర షా..ఇప్పుడు మూడో ప్రైవేట్ సెక్రటరీగా నిధి అగర్వాల్ నియామకం అయ్యారు.

## ప్రాణత్యాగానికైనా సిద్ధమే

**కోల్‌కతా:** బెంగాల్‌లో అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి వారి ఉచ్చులో పడవద్దని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పిలుపునిచ్చారు. బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని, అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని అన్నారు. బీజేపీ 'విభజన రాజకీయాలు' చేస్తోందని ఆరోపించారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో సోమవారంనాడు జరిగిన ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ పాల్గొన్నారు.

**బీజేపీపై మండిపాటు**

బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, వారికి మైనారిటీలతో సమస్య ఏదైనా ఉంటే అందుకోసం దేశ రాజ్యాంగాన్ని మారుస్తారా? అని ప్రశ్నించారు. మీరు హిందువా అని ఎవరైనా ప్రశ్నిస్తే, తాను హిందువునని, ముస్లింనని, సిక్కునని, ఇండియన్‌నని చెబుతానని, ఎవరేమి చేస్తారని నిలదీశారు. విభజించి పాలించాలని బీజేపీ చూస్తోందని, అలా తాము జరగనీయమని చెప్పారు. "మేము లౌకికవాదులం. ఒకవైపు నవరాత్రులు జరుగుతున్నాయి. వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో ఎలాంటి అరాచకాన్ని వ్యాప్తి చేయరాదని కోరుకుంటున్నాం. సామాన్యులు అరాచకాన్ని వ్యాప్తి చేయరు. రాజకీయ పార్టీలు అలాంటి చర్యలకు పాల్పడతాయి. ఇది సిగ్గుచేటు. ఇంతకు ముందు వామపక్షాలు సెక్యులరిజం గురించి స్టేట్‌మెంట్లు ఇచ్చేవి. ఇప్పుడు వామపక్షాలు, బీజేపీ చేతులు కలిపాయి. మేము ఒంటరి పోరాటం చేస్తున్నాం. అన్ని మతాల కోసం మేము ప్రాణత్యాగానికి కూడా సిద్ధం. మైనారిటీలను రక్షించడం మెజారిటీల కర్తవ్యం. మెజారిటీలతో కలిసి జీవించడం మైనారిటీల కర్తవ్యం" అని మమత పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్..



**రాయ్‌పూర్ :** మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ టీమ్ ఇన్‌ఛార్జ్ మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక మరణించారు. దంతెవాడ- బీజాపూర్ బోర్డర్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే నిఘా వర్గాల సమాచారంతో జవాన్లు దండకారణ్యంలో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 9గంటల సమయంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ- బీజాపూర్ బోర్డర్ తుపాకుల మోతతో దద్దరిల్లింది. దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య సోమవారం భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక అలియాస్ చైతే అలియాస్ సరస్వతి మరణించినట్లు దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ అధికారికంగా ప్రకటించారు. రేణుక తెలంగాణలోని వరంగల్ జిల్లా జనగామ నివాసి. ఆమె తలపై రూ.25లక్షల రివార్డ్ ఉన్నట్లు చెప్పారు. కాల్పుల అనంతరం, ఆటోమెటిక్ ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్‌తో పాటు మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

కాగా, ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు 135మంది మావోయిస్టులు మృతి చెందగా.. గతేడాది 219మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.

బీజాపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆంద్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్‌జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా ఛోటెబేథియా కోరోస్కోడో గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.

మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది.

## 2029లోనూ మోదీనే ప్రధాని



**ముంబై:** దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇంకా చాలా ఏళ్లు నాయకత్వం వహిస్తారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మోదీకి వారసుడిని అన్వేషించాల్సిన అవసరమే లేదని, 2029లోనూ మోదీని ప్రధానమంత్రిగా మనం చూస్తామని చెప్పారు. మోదీ సెప్టెంబర్‌లో రిటైర్‌మెంట్ కావాలనే ఆలోచనతో నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి మోహన్ భగవత్‌ను కలిసారని శివసేన (యూబీటీ)నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలను ఫడ్నవిస్ కొట్టివేశారు. మహారాష్ట్ర నుంచి మోదీ వారసుడు వస్తారంటూ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలపై ఫడ్నవిస్ స్పందిస్తూ... "మోదీనే మా నేత. అలాగే ఆయన కొనసాగుతారు. మన సంస్కృతిలో తండ్రి బతికుండగా వారసుని గురించి మాట్లాడం. అది మొఘలుల సంస్కృతి. దానిపై (మోదీ వారసత్వంపై) చర్చించేందుకు ఇంకా సమయం రాలేదు" అని అన్నారు.

**భయ్యాజీ జోషి ఏం చేప్పారంటే?**

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను మోదీ కలుసుకోవడం, మహారాష్ట్ర నుంచి మోదీ వారసుడు ప్రధాని కానున్నారనే ఊహాగానాలపై ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత సురేష్ భయ్యాజీ జోషి స్పందించారు. అలాంటి సమాచారం ఏదీ తనవద్ద లేదని, అలాంటి సంభాషణలు జరిగినట్టు కూడా తనకు తెలియదని చెప్పారు. కోవిడ్ సమయంలో మోదీ అందించిన సేవలు, సంఘ్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ జయంతికి స్వయంసేవక్‌గా ఆయన హాజరుకావడం చాలా చక్కగా ఉందని ప్రశంసించారు.

## 'అప్పుడు నీకు మామూలు "వెల్‌కమ్" ఉండదు'



ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి శివసేన ఆగ్రహానికి గురైన స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాకు మద్రాసు హైకోర్టు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ తీర్పుపై కునాల్ కమ్రా షోలు చేసే స్టూడియో కూల్చివేసిన ఘటనలో అరెస్టై బెయిల్ పై విడుదలైన శివసేన పార్టీ యువసేన జనరల్ సెక్రటరీ నేత రాహుల్ కనాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కునాల్ కమ్రా బెయిల్ పై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామంటూనే.. కునాల్ కమ్రా మహారాష్ట్రకు వచ్చినప్పుడు గ్రాండ్ వెల్ కమ్ చెప్పేందుకు శివసేన సిద్ధంగా ఉందంటూ ప్రతీకార చర్య వ్యాఖ్యలు చేశారు. జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐతో మాట్లాడిన రాహుల్ కనాల్.. 'కునాల్ కమ్రాకు కోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. ఈ తీర్పుతో కునాల్ కు ఊరట లభించింది. ఇది కేవల ఏప్రిల్ 7 వరకు మాత్రమే. ఆ తర్వాత కునాల్ చట్టపరమైన సమస్యలు తప్పవు. ఈ క్రమంలో ముంబైకి రాక తప్పదు. అప్పుడు నేను కునాల్ గ్రాండ్ వెల్ కమ్ ఏర్పాటు చేస్తా.. అది కూడా శివ సేన స్టైల్ లోనే ఉంటుంది. ప్రస్తుతం తమిళనాడులో ఉన్న కునాల్ కు అక్కడ ఎవరు రక్షణ కల్పిస్తున్నారన్నది అనవసరం. షిండే పై చేసిన వ్యాఖ్యలకు గాను ముంబైకు కునాల్ తప్పకుండా రావాల్సి ఉంటుంది. అప్పుడు అతని మామూలు ' వెల్ కమ్' ఉండదు' అంటూ కామెంట్స్ చేశారు. అంతకుముందు తాను విచారణకు హాజరుకావడానికి కొంత సమయం కావాలని ముంబై పోలీసుల్ని కునాల్ కమ్రా కోరగా దాన్ని వారు నిరాకరించారు. అయితే తనకు ప్రాణ హాని ఉందంటూ మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు కునాల్ కమ్రా. ఈ కేసులో కునాల్ కమ్రాకు గత శుక్రవారం మధ్యంతర ముందస్తు బెయిల్ ఇచ్చింది హైకోర్టు. ముంబైలోని హాబిటాట్ స్టూడియో(ల జరిగిన ఈవెంట్‌లో కునాల్ కమ్రా ఓ షో చేస్తూ ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా వర్ణించడంతో షిండే శివసేన యువ విభాగం భగ్గుమంది. కునాల్‌కు ఫోన్లు చేసి బెదిరింపులకు దిగింది. అదే టైంలో.. హాబిటాట్ స్టూడియోపై దాడికి దిగి విధ్వంసానికి పాల్పడింది. ఈ కేసులో రాహుల్ కనాల్ తో పాటు 11 మందిని అరెస్టు చేయగా, వారికి బెయిల్ కూడా లభించింది.

# ఈసారి కడపలో మహానాడు

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గంలో 41 వేల సభ్యత్వాలు నమోదు చేసినందుకు అభినందనలు. యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడ కార్యకర్తలు నాకు చెప్పారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారి వివరాలను ఆన్ లైన్ లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలుచేస్తున్నాం. టీడీపీలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం. ఈ విషయంలో క్లారిటీతో ఉన్నాం. కష్టపడి పార్టీకోసం పనిచేయండి. ప్రస్తుత మన ప్రభుత్వం ఐదేళ్లు ఉంటుంది. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. అధైర్యపడవద్దు అని లోకేశ్ చెప్పారు.

**అలకలు మాని పార్టీ కోసం పనిచేయండి...**

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నాం. ఈలోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీల నియమకాన్ని పూర్తి చేస్తాం. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతాం. పార్టీ కేడర్ అంతా ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగా పోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందే. అలకలుమాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి.

**ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తాం...**

ఇకపై పార్టీలో నిరంతరం యువరక్తం నింపాలని నిర్ణయించాం. యువత రాజకీయాల్లోకి రావాలి. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నాం. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్ బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలి. పార్టీలో కరడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారు. ఎన్నో కేసులుపెట్టి హింసించారు. హోంమంత్రి అనితపై కూడా 23 కేసులు ఉన్నాయి. పాదయాత్ర సమయంలో పోలీసులు నాకు సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేదు. ఇప్పుడు వద్దంటే వస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి బాబు గారు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే రోడ్డుకు అడ్డుగా పొక్లయినర్లు పెట్టారు. పాదయాత్ర సమయంలో నా స్టూల్, మైక్ లాక్కున్నారు. ఈరోజు టైం బాగుంది కదా అని గతాన్ని మర్చిపోవద్దు. కుటుంబంలో మాదిరి పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉంటాయి. పరిష్కరించుకొని ముందుకు సాగాలి.

**ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లండి...**

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే ఫస్ట్. కేడర్ కార్యాలయాలకు వెళ్లి చట్టపరంగా పరిష్కరించరించగలిగిన సమస్యలను స్థానికంగా పరిష్కరించేందుకు చొరవచూపాలి. మే నెల నుంచి ప్రతిరోజూ 300 మందికి చొప్పున పార్టీ కేడర్ కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు అయింది. మరో రెండు నెలల్లో మహానాడు నిర్వహించుకోబోతున్నాం. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్ చార్జి ప్రతి వారం కూర్చుని మాట్లాడుకోవాలి. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లాలి అని మంత్రి లోకేశ్ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్యకర్తలను మంత్రి అభినందించారు. సభ్యత్వం, మన టీడీపీ, భవిష్యత్తుకు గ్యారంటీ వంటి అంశాల్లో అవార్డు అందుకున్న ధర్మాల ఆదిరెడ్డి అనే కార్యకర్తను ప్రత్యేకంగా అభినందించారు.

**తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటాం...**

ఈ సమావేశంలో పలు సమస్యలను కార్యకర్తలు మంత్రి లోకేశ్ దృష్టికి తెచ్చారు. వైసీపీ సర్పంచ్ లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని తెలిపారు. అచ్యుతాపురం సెజ్ కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ లో ఇంకా 200 మందికి స్థలాలు ఇవ్వలేదని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని విన్నవించారు. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరారు. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు, తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేశ్ కార్యకర్తలను సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**అలకలు వద్దు.. కష్టపడి పనిచేయండి**

అందరం కలిసి పోరాడి ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర తిరిగి రాశామని..164 స్థానాలు కైవసం చేసుకున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం యలమంచిలి నియోజకవర్గంలో కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జూన్ నుంచి మనం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకే అగ్రతాంబూలమని, ఆ తర్వాతే ఎవరైనా అని స్పష్టం చేశారు. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని, అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. అలకలుమాని పార్టీ కోసం పని చేయాలని కోరారు.

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నామని తెలిపారు. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతామన్నారు. పార్టీ కేడర్ అంతా ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే తాను ఎక్కువగా పోరాడుతుంటానని వెల్లడించారు. ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తామన్నారు. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నామన్నారు. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్‌బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలని తెలిపారు. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారని.. ఎన్నో కేసులుపెట్టి హింసించారన్నారు.

ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్‌చార్జి ప్రతివారం కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే అని తెలిపారు. తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ సర్పంచ్‌లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని అన్నారు. తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేష్ తెలిపారు.

ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఇవాళ అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఎలమంచిలి నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

చంద్రబాబు 35 ఏళ్ల కిందట హెరిటేజ్ అనే విత్తనం నాటారని, మా ఖర్చుల కోసం మేం రాజకీయాలపై ఆధారపడం అని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఉపాధి కల్పించాలని, వారు తమ సొంత కాళ్లపై నిలబడాలని చంద్రబాబు అంటుంటారని లోకేశ్ గుర్తుచేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలాంటివారని, వారికి ప్రమాద బీమా మరింత పెంచుతామని స్పష్టం చేశారు.

చిన్న చిన్న మనస్పర్థలు వచ్చాయని అలగడం మంచిది కాదని నేతలు, కార్యకర్తలకు హితవు పలికారు. పార్టీలో విభేదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని, కలిసి పనిచేయాలని సూచించారు. తిట్టుకుందాం, కొట్టుకుందాం... కానీ విడాకులు అవుటాఫ్ క్వశ్చన్ అంటూ వ్యాఖ్యానించారు. పార్టీలో నేనే నిరంతరం పోరాడుతుంటాను... పార్టీలో సంస్కరణలు తీసుకురావాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను అని వివరించారు. తప్పు అనిపిస్తే ఆఖరికి నన్నయినా నిలదీయొచ్చు... టీడీపీ అంటేనే కార్యకర్తల పార్టీ అని లోకేశ్ ఉద్ఘాటించారు. "చంద్రబాబు అరెస్ట్ బాధ నాలో ఇంకా ఉంది. మంచి రోజులు వచ్చాయని కష్ట కాలాన్ని మర్చిపోకూడదు. కూటమి ధర్మాన్ని నాయకులు, కార్యకర్తలు అందరూ పాటించాలి" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# అక్రమ మైనింగ్ కేసులో కాకాని అరెస్టు?

-మొదటిపేజీ తరువాయి

కేసు గురించి పూర్తి సమాచారం ఇస్తున్నట్లు వైఎస్ఆర్సిపి నాయకులు ఆరోపణ. దీనిపై కాకాని గోవర్ధన్ రెడ్డిని రెండు మూడు రోజుల లోపల పోలీసులు అరెస్టు చేస్తారని అటు వైఎస్సార్సీపీలో, ఇటు వైఎస్ఆర్సిపి పార్టీ వర్గాల్లో ఎక్కడ పట్టిన అదే మాట వినిపిస్తుంది. ఇప్పటికే ఆయన ప్రత్యేకించి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అతని అనుచరులు కాకాని గోవర్ధన్ రెడ్డి పై పలు స్టేషన్లో పలు అక్రమాలపై ఫిర్యాదులు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుల విషయం అటు ఉంటే ఖచ్చితంగా ఈ కేసు విషయంలో కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అవుతారని చర్చ జరుగుతోంది, ఏది ఏమైనా అప్పటికి దీనిపై ముందస్తుబేలుగా హైకోర్టులో కాకాని గోవర్ధన్ రెడ్డి జుట్టు వేయడం జరిగింది. అది మంగళవారం జడ్జిమెంట్ ఇవ్వనున్నారు. తదుపరి జడ్జిమెంట్ ప్రకారం కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అవుతారా అన్న సమాచారం జిల్లాలో ప్రతి ఒక్కరు నోటా వినబడుతుంది. ఏది ఏమైనప్పటికీ హైకోర్టు తీర్పు ప్రకారం కాకాని భవిష్యత్తు తేలలు ఉంది.

బెయిల్ రాకుండా..

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి బెయిల్ రాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుందా?. నెల్లూరులో కార్యకర్తలతో అందుబాటులో ఉన్నన్ని పోలీసులు నోటీసులు ఇవ్వని పోలీసులు.. కాకాణి హైదరాబాద్‌కు వెళ్లిన వెంటనే నోటీసులు ఎలా ఇస్తారు?. బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరగడానికి ఒకరోజు ముందు విచారణకు హాజరుకావాలని పోలీసులు చెప్పడం వంటి పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి నెల్లూరులోని తన



నివాసంలో కార్యకర్తలతో నాలుగైదు రోజులు అందుబాటులో ఉన్నారు. అందుబాటులో ఉన్నన్ని రోజులు పోలీసులు నోటీసులు ఇవ్వలేదు. అయితే, ఉగాది పండుగ పర్వదినాన హైదరాబాద్‌లో ఉన్న తన కుటుంబసభ్యులతో గడిపేందుకు వెళ్లారు. కాకాణి నెల్లూరులో లేరని తెలుసుకుని హుటాహుటీనా నివాసానికి వెళ్లి నోటీసులు అంటించారు. ఉగాది రోజు సాయంత్రం ఆరుగంటల సమయంలో కాకాణి నివాసానికి నోటీసులు అంటించారు. దీనిపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండిపడుతున్నారు. మంగళవారం కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో సోమవారం ఉదయం 11గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాకాణినికి బెయిల్ రాకుండా అడ్డుకునేందుకు పోలీసులు కుట్రలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రవీణ్ మృతిపై అనుమానాలు

**కాకినాడ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల ఎలా చనిపోయారనే ఉత్కంఠ నడుస్తోంది. ప్రమాదమా? చంపేశారా? అనుకోకుండా జరిగిందా? పక్కా ప్లాన్డ్‌గా లేపేశారా? ఇది వాళ్ల పనేనా? ఇలా రకరకాల చర్చలు. ప్రవీణ్ ఒంటిపై గాయాలు ఎలా అయ్యాయి? దాడి చేసి కొట్టారా? కిందపడి గాయపడ్డాడా? బైక్ హెడ్‌లైట్ ఏమైంది? పక్కనుంచి వేగంగా వెళ్లిన ఆ రెడ్ కార్ ఎవరిది? ఇలా మీడియాలో గంటల తరబడి డిబేట్లు. వీ వాంట్ జస్టిస్ అంటూ క్రైస్తవ సంఘాల ఆందోళన. వేలాదిగా ఉన్న ప్రవీణ్ అనుచరుల్లో ఆగ్రహావేశాలు. సంయమనం పాటించాలని అన్నివర్గాల సూచనలు. ఇలాంటి ఉద్రిక్త వాతావరణంలో.. ప్రవీణ్ పగడాల మృతిపై ఏలూరు ఐజీ అశోక్ కుమార్ పెట్టిన ప్రెస్‌మీట్‌తో ఫుల్ క్లారిటీ వస్తుందని అంతా ఆతృతగా చూశారు. మీడియా సమావేశం అయితే పెట్టారు కానీ.. అందులో ఇచ్చిన స్పష్టత ఏమీ లేదు. ప్రవీణ్ ఎలా చనిపోయారో పోలీసులు చెప్పలేక పోయారు. పాస్టర్ మరణానికి కారణం ఏంటో



పసిగట్టలేక పోయారు. పైగా విజయవాడలో ఆ 4 గంటలు ఏం చేశాడు? ఆయన ఒంటిపై గాయాలు ఎలా అయ్యాయి? బుల్లెట్ బండి ఎలా పడింది? అంటూ మరిన్ని డౌట్స్ క్రియేట్ చేసేలా చేసింది. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఇప్పటికీ అలానే కంటిన్యూ అవుతోంది.

## ఏపీ సర్కార్ కీలక ప్రకటన..

-మొదటిపేజీ తరువాయి

ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

**ఆ నివేదిక ఆధారంగా..**

ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024-25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సిసోడియా ప్రకటించారు.

## సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం..

-మొదటిపేజీ తరువాయి

స్వయంగా కమిటీని ఎంపిక చేశారు. గత వైసీపీ ప్రభుత్వం గంగమ్మ టెంపుల్ కమిటీ పదవులనూ వివాదంలోకి నెట్టింది. దేవాలయం పవిత్రత, ప్రతిష్టత పెంచేలా కమిటీ ఉండాలని సీఎం చంద్రబాబు ఆలోచన చేశారు. దీనిలో భాగంగా స్వయంగా కమిటీని ఎంపిక చేశారు. ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నాయి. కొత్త కమిటీలో పదిమంది సభ్యుల్లో సామాజిక సమతుల్యతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం ఇచ్చారు. సభ్యులుగా శారదమ్మ, నరేష్, సింధూ రాజకుమార్, మంజుల మణి, సంతోషమ్మ జయరామ నాయుడు, ఎస్ .మహేష్ ,ఎన్. వినాయకన్, వీణల శరవణన, వి ఏ.లక్ష్మి, జ్యోతిష్‌లను నియమించారు.

## చట్టబద్ధపాలన లేదు

-మొదటిపేజీ తరువాయి

ఖండిస్తున్నా. అధికారపార్టీ అన్యాయాలను ప్రశ్నించినందుకు.. వారి దాడులను వ్యతిరేకించినందుకు వైఎస్సార్‌సీపీకి చెందిన ఓ బీసీ కార్యకర్తను టీడీపీ నాయకులు పొట్టనపెట్టుకున్నారు. అధికార పార్టీ నేతల దారుణాలను అడ్డుకోవడంలో.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో వైఫల్యం కారణంగానే ఈ ఘటన జరిగింది. కురుబ లింగమయ్య కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. లింగమయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది" అని వైఎస్ జగన్ అన్నారు.

## కొడాలి నానికి తీవ్ర అస్వస్థత

**నాలుగు వాల్వుల్లో మూడు మూసుకుపోవడంతో క్లిష్టం**

**విజయవాడ :** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని అత్యవసరంగా ముంబైకి తరలించారు. హైదరాబాద్ నుంచి ఎయిర్ అంబులెన్స్ లో ఆయనను ముంబైలోని బ్రీచ్ క్యాండి ఆస్పత్రికి తరలించారు. కొడాలి నాని గుండెలో మూడు వాల్వ్‌లు మూసుకుపోవడంతో ఆయనకు అత్యవసరం చికిత్స చేయాల్సి ఉంది. ఆ మూడు వాల్వ్‌లకు స్టంట్స్ వేయాలా లేకపోతే బైపాస్ సర్జరీ చేయాలా అన్నది వైద్యులు నిర్ణయించనున్నారు. ముంబైలోని గుండె వైద్య నిపుణులు రమాకాంత్ పాండేతో కొడాలి నానికి ఆపరేషన్ చేయించాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు. కొడాలి నాని వారం రోజుల కిందట గుండెల్లో మంటగా అనిపించడంతో ఆస్పత్రిలో చేరారు. అయితే ఆయన టీం మాత్రం కొడాలి నానికి గుండెపోటు రాలేదని కేవలం గ్యాస్ట్రిక్ సమస్య వల్లనే ఆస్పత్రిలో చేరారని.. టెస్టుల తర్వాత డిశ్చార్జ్ అవుతారని ప్రకటించారు. అయితే ఆయన డిశ్చార్జ్ కాలేదు. గుండెల్లో మూడు వాల్వ్ లు పూడుకుపోవడం తో ఏదో ఒకటి చేయాల్సిందేనని వైద్యులు చెప్పడంతో ఆపరేషన్ కు సిద్ధమయ్యారు. ఎంత ఖర్చు అయినా పర్వాలేదని ఆపరేషన్ సక్సెస్ కావడం ముఖ్యమని భావిస్తున్నారు. కొడాలి నాని వ్యక్తిగత ఆహారపు అలవాట్ల వల్ల.. ఆపరేషన్ కు ఆయన శరీరం సహకరించే స్థితికి ముందుగా తీసుకు రావాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన కొడాలి నానికి అనేక సమస్యలు ఉన్నట్లుగా పరీక్షల్లో తేలినట్లుగా చెబుతున్నారు. గుండెలో ఉండే 4 వాల్వ్ లలో 3 నాళాలు పూడుకుపోయాయి. అప్పుడే కిడ్నీ సమస్యలు కూడా బయట పడడం జరిగిందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. గుండెలో మూడు వాల్వ్‌లు పని చేయకపోవడం అత్యంత ప్రమాదకరం. అందుకే అత్యవసరంగా చికిత్స చేయాలని నిర్ణయించారు. కిడ్నీ సమస్యల కారణంగా ఆపరేషన్ క్లిష్టంగా మారినట్లుగా భావిస్తున్నారు. ముంబైలో మెరుగైన వైద్య సదుపాయాలతో పాటు.. నిపుణులైన వైద్యులు ఉంటారని.. గుండె ఆపరేషన్ ను కిడ్నీ సైతం తట్టుకునేలా చేసి.. సక్సెస్ చేస్తారని అంటున్నారు. ఈ క్రమంలో ఆయనకు ప్రత్యేక విమానంలో ముంబైకి తరలించాలని నిర్ణయించారు. ఆయనతో పాటు ఎనిమిది మంది కుటుంబసభ్యులు కూడా ముంబైకి వెళ్లారు. కొడాలి నాని వయసు 53 ఏళ్లు మాత్రమే. అయితే ఆయన వ్యక్తిగత ఆహారపు అలవాట్లు కారణంగా గుండెకు, కిడ్నీకి సమస్యలు వచ్చినట్లుగా అనుమానిస్తున్నారు. మొదట్లో జూనియర్ ఎన్టీఆర్ కు సన్నిహితుడిగా ఉండేవారు. జూ.ఎన్టీఆర్ హీరో అయిన తర్వాత ఆయనతో ఒకటి రెండు సినిమాలు తీశారు. నందమూరి హరికృష్ణతో సన్నిహితంగా ఉండేవారు. ఎన్టీఆర్ సిఫారసుతోనే ఆయన గుడివాడ టీడీపీ టిక్కెట్ దక్కించుకున్నారు. అయితే తర్వాత టీడీపీ నుంచి బయటకు వచ్చి ఆయన చంద్రబాబును.. ఆయన కుటుంబాన్ని ఘోరంగా తిట్టడం ప్రారంభించారు. దాంతో ఆయన టీడీపీ క్యాడర్‌కు బద్ధశత్రువుగా మారారు

## అమరావతిలో చంద్రబాబు సొంత ఇల్లు

**9న శంకుస్థాపన**



**విజయవాడ :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో భూమి కొనుగోలు చేశారు. వెలగపూడికి సమీపంలో ఇ-6 రోడ్ లో ఐదు ఎకరాల భూమిని ఆయన కొంతకాలం క్రితం కొన్నారు. ఏప్రిల్ 9న అక్కడ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయబోతున్నారు. ఏప్రిల్ 15 తర్వాత అమరావతి పనుల నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆరేళ్లగా ఆగిపోయిన ఈ పనులకు ప్రధాని మోదీ మరోసారి శంకుస్థాపన చేయబోతున్నారు. దానికంటే ముందుగానే తన సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ జరిపించాలని చంద్రబాబు భావిస్తున్నారు.రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి చంద్రబాబుపై విపక్షాలు ఎక్కుపెట్టిన ప్రధానమైన విమర్శ ఆయనకు అమరావతిలో సొంత ఇల్లు లేదని. ప్రస్తుతం ఆయన ఉంటున్న ఉండవల్లిలోని నివాసం పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్‌కు చెందినదని వారి ఆరోపణ. అదే సమయంలో వైసీపీ అధ్యక్షుడు తాడేపల్లిలో తన సొంత ఇల్లు నిర్మాణం చేశారు. 2019కి ముందే గృహప్రవేశ కార్యక్రమం కూడా పూర్తి చేశారు. అప్పట్లో వైసిపి ఇదే అంశాన్ని హైలైట్ చేస్తూ అమరావతిలో చంద్రబాబుకు సొంతిల్లు లేదనీ హైదరాబాదులోనే నివాసం ఉంటూ ఇక్కడ రాజకీయాలు నడిపిస్తున్నారంటూ చంద్రబాబును విమర్శించేవారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక ప్రస్తుతం చంద్రబాబు నివాసం ఉంటున్న ఉండవల్లి ఇంటిని ముఖ్యమంత్రి నివాసంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా వెలగపూడి లోని సెక్రటేరియట్ వెనకాల ఐదు ఎకరాల 20 సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. ఎమి కాలేజీకి దగ్గర్లో ఉన్న ఈ స్థలంలో చంద్రబాబు ఇంటికి సంబంధించిన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 9న భూమి పూజ చేయడానికి ముహూర్తం నిర్ణయించినట్టు తెలుస్తుంది. ఇప్పటికే ఇంజనీర్లు ఆ స్థలంలోని మట్టిని పరీక్ష చేశారు. అక్కడ ఇంటి నిర్మాణానికి అనువుగా ఉంటుందా లేదా అనే టెస్టులు కూడా పూర్తయ్యాయి.వెలగపూడి సచివాలయానికి, ఎమి కాలేజీకి, హైకోర్టు మధ్యలో ఉన్న ఈ స్థలం అమరావతి కోర్ క్యాపిటల్‌కి సెంటర్‌గా ఉండబోతుంది. దానితో ఈ ఏరియా రూపు రేఖలే మారిపోతాయని స్థానికులు అంటున్నారు. ఏకంగా ఏపీ ముఖ్యమంత్రి తన సొంత ఇంటి కోసం తమ స్థలాల మధ్యలోనే కొంత ఏరియాను కొనడం అక్కడ ఆయన నివాసం రావడం వల్ల రియల్ ఎస్టేట్‌పరంగా కూడా తమ భూములకు మంచి రెట్లు వస్తాయని స్థానిక గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ను కలసిన శాలివాహనులు.



**మార్చి 31,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ను టిడిపి తిరుపతి పార్లమెంట్ శాలివాహన సంఘం అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రుద్రకోటి సదాశివమును ఆయన స్వగృహంలో ఆముదాల తులసి దాస్, శాలివాహన సంఘం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు హరిప్రసాద్, నరేష్, కృష్ణ, లోకనాథం చిరంజీవి పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో ఏ.పీ హై కోర్టు న్యాయమూర్తి.



**మార్చి 31 ,(ప్రజాజ్యోతి), తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి ఆర్ కె కృపాసాగర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.సోమవారం శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తికి ఆలయం వద్ద ఘన స్వాగతం లభించింది. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న న్యాయమూర్తికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ధ్వజ స్తంభానికి మొక్కులు తీర్చుకున్నానంతరం శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి వేద ఆశీర్వాదం చేయగా అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈఓ దేవరాజులు, ఏవిఎస్ఓ సతీష్ కుమార్, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ సీనియర్ అర్చకులు బాబు స్వామి తిరుచానూరు తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలు చిరస్మరణీయం ఏఎస్పి రవి మనోహరాచారి (లా అండ్ ఆర్డర్)




**మార్చి 31 (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పి .వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో రవి మనోహరాచారి ఏఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఘనమైన ఆత్మీయ వీడ్కోలు పలికారు. మార్చినెలలో పదవీ విరమణ పొందిన నాలుగురు పోలీసు అధికారులు, సిబ్బందికి నేడు స్థానిక పోలీస్ అతిథి గృహం కాన్ఫరెన్స్ హాల్ నందు వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో రవి మనోహరాచారి ఏఎస్పీ (లా అండ్ ఆర్డర్)గారు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఏఎస్పీ మాట్లాడుతూ అందరూ దాదాపు 41 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు పోలీస్ శాఖలకు అందించారని , మీ సతీమణులు సహకారం బాగా ఉండటం వల్ల మీ విధులు సమర్థవంతంగా నిర్వర్తించి, పోలీస్ శాఖకు మీ కుటుంబానికి మంచి పేరు తీసుకొచ్చారని అభినందించారు. మీరు మీ జీవితంలోని ఈ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడాన్ని కూడా సంతోషిస్తున్నాము. ,మీరు కష్టపడుతూ పిల్లలను మంచి స్థానంలో ఉంచి ఉండటం శుభపరిణామం అన్నారు. పోలీసు శాఖలో ప్రజా సేవకే అంకితమై మీ సమయం, శక్తి అన్ని వినియోగించి సుదీర్ఘ కాలంగా సేవలు అందించిన మీకు డిపార్ట్మెంట్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్ లను అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామనీ చెప్తూ అందరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.. పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మాట్లాడుతూ మమ్మల్ని ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలకడం, సత్కరించడం మా జీవితంలో ఎన్నటికీ మరువలేమని జిల్లా ఏఎస్పీ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, సెక్రటరీ శంకర్ రెడ్డి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ బిల్లు వ్యతిరేకంగా గిద్దలూరు ముస్లిం యూత్ ఆందోళన

**నల్గొండ బజార్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తూ గిద్దలూరు నల్గొండ బజార్ పరిసరాల్లో ముస్లిం యూత్ సభ్యులు ఆందోళనకు దిగారు. మదీనా మస్జిద్ వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో వక్ఫ్ సంపత్తులను రక్షించాలి, ముస్లిం హక్కులను కాపాడాలి అనే నినాదాలు పలికాయి.బిల్లుకు వ్యతిరేకంగా ఘాటు స్పందన ఈ సందర్భంగా ముస్లిం యువత నాయకులు మాట్లాడుతూ, "ఈ బిల్లు వక్ఫ్ బోర్డ్ స్వతంత్రతను కుదించే విధంగా ఉంది.

# రసధుని ఆధ్వర్యంలో వైభవంగా జరిగిన ఉగాది కవి సమ్మేళనం.






**పాలకొల్లు. ప్రజాజ్యోతి. (కొట్టి రామం.) మార్చి. 31.** విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని పాలకొల్లు రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చిన గోపురం వద్ద శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆదివారం జరిగిన ఉగాది కవి సమ్మేళనం ఎంతో వైభవంగా జరిగింది . తొలుత ఆర్య వైశ్య ప్రముఖులు మాటూరి నరసింహమూర్తి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉగాది పచ్చడిని అందరికీ అందచేశారు. అనంతరం జరిగిన సభకు రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కర రావు అధ్యక్షత వహించగా సభా సంచాలకులుగా మామిడిశెట్టి శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో పాలకొల్లు పరిసర ప్రాంతాలకు చెందిన చేగొండి రంగారావు కోలాటి పెద్దిరాజు తదితర పదిమంది కవులు వచన, పద్య కవిత్వాలు ఉగాది తదితర అంశాల మీద వినిపించారు. కనుమరుగయిపోతున్న నాటి ముచ్చట్లు ఆటపాటలు అనుబంధాలు పై చక్కటి గజల్ ను కేశిరాజు కృష్ణ వినిపించారు. అనంతరం కె ఎ పి శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ తెలుగు నామ సంవత్సరమునందు ఆయా రాశుల శుభ యాగములను రాజ్య పూజ అవమానాలను వివరించారు. పంచాంగ శ్రవణం చేసిన శర్మను ఆర్యవైశ్య ప్రముఖులు సత్కరించారు. కవి సమ్మేళనం లో పాల్గొన్న కవులనందరిని అధ్యక్షులు కొట్టి భాస్కర రావు కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కె జయ దుర్గారావు కోశాధికారి యర్రంశెట్టి వెంకటరత్నం, కార్యవర్గ సభ్యులు కలిసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. రసధుని ఉగాది సందర్భంగా నిర్వహించిన కవితల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను మూడు కన్సోలేషన్ స్థానాలు సాధించిన కవులు, రచయతలకు నగదు బహుమతులు జ్ఞాపికలను సభలో అందచేశారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన కవితలను సభలో ఆయా కవులు చదివి వినిపించారు. రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కర రావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రసధుని కవితాభిమానుల భిమానుల ప్రోత్సాహంతో నిర్విరామంగా వివిధ సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మంది కవులను ప్రోత్సాహిస్తూ ముందుకు సాగుతున్నదన్నారు. ఈ ఏడాది ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో తెలుగు కవితల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. తెలుగు నామ సంవత్సరములో ప్రజలందరూ జరుపుకునే తొలి పండుగ ఉగాది ప్రజలందరికీ సకల శుభాలు కలుగజేయాలని ఆయన ఆకాంక్షించారు. ఉగాది వేడుకలు కవి సమ్మేళనం ఏర్పాటు చేయడానికి స్థానిక వాసవి ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ పానకాల రాయరా మోహన్ క్లబ్ ఎంతగానో సహకరించారని సంస్థ కోశాధికారి యర్రంశెట్టి వెంకటరత్నం తెలిపారు. స్థానిక ప్రముఖులు పలువురు ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు.

# పల్లకీపై మోహినీ అవతారంలో శ్రీ కోదండరాముడు





**మార్చి 31 (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం ఉదయం మోహినీ అవతారంలో శ్రీరామచంద్రుడు పల్లకీలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు.భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. భాగవతంలో మోహినీ అవతార వృత్తాంతం సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారు. చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుంది. దానిని పంచుకోవడంలో కలహం తప్పదు. ఆ కలహాన్ని నివారించి, అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరిస్తాడు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీసులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మోహినీ రూపంలో ప్రకటిస్తున్నాడు. తరువాత ఉదయం 9.30 గంటలకు గరుడ పాదుకల ఊరేగింపు ఆలయ నాలుగు మాడ వీధులలో ఘనంగా జరిగింది. ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు..
వాహనసేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సురేష్ పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనుల పరిశీలన





**మార్చి 31 (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి /ఒంటిమిట్ట** ఒంటిమిట్ట ఏకశిలానగరంలో ఏప్రిల్ 05 నుండి ఏప్రిల్ 15 వరకు జరుగనున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనులను టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం పరిశీలించారు. వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా.చెరుకూరి శ్రీధర్, ఎస్పీ ఈ జీ అశోక్ కుమార్ లతో కలసి సోమవారం కల్యాణ వేదిక ప్రాంగణాన్ని టిటిడి జేఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరిన జేఈవో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక పక్కన ఉన్న పీఏసీ బిల్డింగ్ పనులను పరిశీలించారు. ఏప్రిల్ 11వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప ఎయిర్ పోర్ట్ నుండి ఒంటిమిట్ట కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకోనున్న నేపథ్యంలో సీ.ఎం రానున్న మార్గాలలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో చర్చించారు. బాకారాపేటలో పార్కింగ్ రోడ్ డైవర్షన్ మార్గాలను, భక్తులు ప్రవేశించే, నిష్క్రమణ మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాలరీలలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, సీతారాముల కళ్యాణం ముత్యపు తలంబ్రాలు ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో గ్యాలరీల నుండి బయటకు వచ్చేలా అత్యవసర మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద పెండింగ్ పనులు, మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దాదాపు 2 వేల మంది పోలీసు సిబ్బందితో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి తొక్కిసలాటలకు అవకాశం లేకుండా క్షేత్ర స్థాయిలో పటిష్టంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కల్యాణ వేదిక ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన పలు సూచనలకు తగ్గట్లుగా అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక, పోలీసు, అన్నప్రసాదాలు పంపిణీకి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జేఈవో సూచించారు. అనంతరం పరిపాలన భవనంలోని సమావేశ




మందిరంలో జిల్లా రెవెన్యూ, పోలీసు, టిటిడి అధికారుల సమావేశంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.
ఈ సమావేశంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహర్, కడప ఆర్డీవో జాన్ ఎర్విన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన రంజాన్ పండగ..

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.
రంజాన్ పర్వదినాన హిందూ ముస్లిం సోదరుల మధ్య వెల్లువిరిసిన సోదర భావం, స్నేహం.
జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన అధికారులు.
జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆదేశాలతో భద్రతను డ్రోన్స్ తో పర్యవేక్షించిన పోలీసు అధికారులు.





**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** జిల్లాలో రంజాన్ పండగ హిందూ – ముస్లిం సోదరుల మధ్య సోదర భావం పెల్లుబికి, పండగలో ఎటువంటి మత విద్వేషాలు, సంఘర్షలు, అల్లర్లు జరగకుండా రంజాన్ పండగ ప్రశాంతయుతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 31న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – జిల్లాలో రంజాన్ పర్వదినాన జిల్లాలో ఎటువంటి మత ఘర్షణలు తలెత్తకుండా జిల్లా పోలీసుశాఖ చేపట్టిన ముందస్తు భద్రత చర్యలు సత్ఫలితాలిచ్చాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, భద్రత ఏర్పాట్లును సంబంధిత పోలీసు అధికారులు డ్రోన్స్‌తో పర్యవేక్షించార న్నారు. మసీదుల వద్ద ప్రార్ధనలకు విచ్చేసిన ముస్లిం సోదరులకు హిందూ సోదరులు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారన్నారు. కొన్ని మసీదుల వద్ద హిందువులు, ముస్లింలు సోదర భావంతో ఒకరినొకరు అలింగనం చేసుకొని, శుభాకాంక్షలు తెలుపుకొన్నారన్నారు. పట్టణంలో ముఖ్యమైన మసీదుల వద్ద డ్రోన్స్ తో నిఘా ఏర్పాటు చేసి, ప్రార్ధనలకు వచ్చే ముస్లిం సోదరుల వాహనాల వలన ఎటువంటి ట్రాఫిక్కు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. భారత దేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనమని, రంజాన్ పండగ రోజున హిందూ – ముస్లిం సోదరులు ఒకరి సంస్కృతిని ఒకరు గౌరవించుకొంటూ, శుభాకాంక్షలు తెలుపుకొంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారన్నారు. రంజాన్ ముస్లింల పవిత్రమైన మాసమని, ప్రతీ రోజూ ఉపవాస దీక్ష చేస్తూ, ప్రార్ధనలు చేస్తూ, ముస్లిం సోదరులు తమ దాతృత్వాన్ని చాటుకుంటారన్నారు. ఈ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు తమకు ఆప్తులైన హిందువులను ఆహ్వానించి, వారితో కలిసి భోజనం చేయడం పరస్పర ఐక్యతకు, సమాజంలో శాంతి, సహనం, ప్రేమకు నిదర్శనంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మసీదుల వద్ద సంబంధిత పోలీసు అధికారులు, సిఐలు భద్రత విధులు నిర్వహించగా, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు బందోబస్తు, భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించారు.

# జాతీయ స్థాయిలో అవార్డు దక్కించుకున్న నవీన్ లోట్ల






**జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి , కామయ్యపాలెం , పలు పంచాయితీలో వారు ఫోటో -వీడియో గ్రాఫర్స్ నవీన్ కు సన్మానం.**

**( ప్రజాజ్యోతి న్యూస్)/జీలుగుమిల్లి** ఈరోజు జీలుగుమిల్లి మండలం ఫోటో%డ% వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశము కామయ్యపాలెం లో జరిగింది, జంగారెడ్డిగూడెం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యుడైన నవీన్ లొట్ల స్వీయ దర్శకత్వంలో రూపొందించిన బిఏ హ్యామన్ అనే లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో అవార్డు దక్కింది, ఈ సందర్భంగా నవీన్ లొట్ల కు మరియు %ఋూ% రాజ్ కిరణ్ లకు యూనియన్ తరపున సన్మానాన్ని చేసి వారిని అభినందించటం జరిగింది 303కు పైగా చిత్రాలు పోటీలో ఉండగా జంగారెడ్డిగూడెం యూనియన్ సభ్యుడైన నవీన్ లొట్ల తీసిన బిఏ హ్యామన్ అనే షార్ట్ ఫిలిం కు అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని యూనియన్ పెద్దలు మరియు సభ్యులు కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీదేవి కలర్ ల్యాబ్ యజమాని చిలుకూరి సూర్య పాండురంగ గారు యూనియన్ అధ్యక్షులు %+%. రవి గారు వైస్ ప్రెసిడెంట్ %=%. సత్యనారాయణసెక్రటరీ %చీ%. శ్రీను గారు ట్రెజరర్ దుర్గ ప్రసాద్ గారు గౌరవాధ్యక్షులు వెంకటేశ్వరరావు గారు గౌరవ సలహాదారులు %ఖ%.నాగరాజు గారు జాయింట్ సెక్రెటరీ వినోద్ ఆర్గనైజర్ శ్రీను %ూ=ాడ% ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా సెక్రెటరీ ప్రదీప్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై సూరిబాబు గారు మరియు యూనియన్ సభ్యులు బాలు, జాన్, నాగేంద్ర, సురేష్ నాయుడు, ఆర్కే, మిథున్ సాయి, ఉదయ భాస్కర్, సాయి, మహేష్, హేమల్, వి నాగరాజు అందరూ పాల్గొనడం జరిగింది

## మహామహోపాధ్యాయ శ్రీ సాధుభద్రేశదాస్ స్వామికి

# సరస్వతీ సమ్మాన్ అవార్డు

**మార్చి 31 (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** మహామహోపాధ్యాయ సాధు భద్రేష్‌దాస్ స్వామి తన సంస్కృత పుస్తకమైన స్వామినారాయణ సిద్ధాంత సుధ కోసం సరస్వతీ సమ్మాన్ 2024ను 26.03.2025 న, న్యూఢిల్లీలో పొందడం జరిగింది. భారతీయ తత్వశాస్త్రాన్ని తన గ్రంథంలో కీర్తించారు. ప్రఖ్యాత సంస్కృత పండితుడు మహామహోపాధ్యాయ సాధు భద్రేష్‌దాస్‌కు సంస్కృతంలో స్వామినారాయణ సిద్ధాంత సుధ అనే పుస్తకానికి గాను ప్రతిష్టాత్మక సరస్వతీ సమ్మాన్ 2024ను ప్రదానం చేయనున్నట్లు కెకె బిర్లా ఫౌండేషన్, న్యూఢిల్లీ, 26.03.25 న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సంస్థ 1991లో స్థాపించబడింది. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సాహిత్య పురస్కారాలలో సరస్వతీ సమ్మాన్ ఒకటి. భారతీయ పౌరుడు ఏదైనా భారతీయ భాషలో వ్రాసిన మరియు గత 10 సంవత్సరాలలో ప్రచురించబడిన అత్యుత్తమ సాహిత్య రచనకు ప్రతి సంవత్సరం ఈ అవార్డు ఇవ్వబడుతుంది. అవార్డుతో పాట ప్రశంసా పత్రం, ఫలకం మరియు ?15 లక్షల నగదు బహుమతిని ఇవ్వడం జరిగింది. ఈ అవార్డు గ్రహీతను ఎంపిక కమిటీ ఎంపిక చేస్తుంది. దీనికి ప్రస్తుత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అర్జన్ కుమార్ సిక్రీ. భద్రేషదాస్ స్వామి వారు 1966లో మహారాష్ట్రలోని నాందేడ్‌లో జన్మించి సాధు భద్రేష్‌దాస్గా అంతర్జాతీయంగా ప్రఖ్యాత పొందిన సంస్కృత పండితులు మరియు బోచసన్‌వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ యొక్క సన్యాసి. భారతదేశంలోని తాత్విక ఆవిష్కరణల సంప్రదాయం చరిత్రలో ఒక పేజీ మాత్రమే కాదు, ఇప్పటికీ కొత్త తాత్విక ఆవిష్కరణలకు జన్మనిచ్చే సజీవ సంప్రదాయం అని ఈ గ్రంథం రుజువు చేస్తుంది. ఈ సందర్భంగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి ఈ అపూర్వ పురస్కారం అందుకున్న స్వామీజీకీ హృదయపూర్వక అభినందనలు విశ్వవిద్యాలయం తరపున తెలియజేయడం జరిగింది.



## బ్యాడ్మింటన్ అకాడమీలో చిన్నారులకు టోర్నమెంట్ ముగింపు...



**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న బ్యాడ్మింటన్ క్రీడాకారుల మధ్య పోటీలు ఉత్సాహంగా, రసవత్తరంగా సాగాయి సబ్ జూనియర్ విభాగంలో పి.దన్విర్ ప్రధమ, బి. మోక్షిత ద్వితీయ, జూనియర్ విభాగంలో పి. నేహా ప్రథమ, ఎల్. మౌనిష్ ద్వితీయ, హనీష్ తృతీయ, బాలికల విభాగంలో సిహెచ్. లేఖ్య ప్రథమ, పి.జస్మిత ద్వితీయ, , సీనియర్ విభాగ%శీ% లో సింగిల్స్ పి భార్గవ్ సూర్య ప్రధమ, సిహెచ్ సూరజ్ ప్రీతం ద్వితీయ, పి లలిత్ ఫణి చంద్ర తృతీయ, డబుల్స్ విభాగంలో పి భార్గవ్ సూర్య / ఎన్ పాల్ సుధాకర్ జంట ప్రధమ, సిహెచ్ సూరజ్ ప్రీతం/ జె. కుశాల్ కుమార్ ద్వితీయ స్థానాలు సాధించారు వీరికి మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఎమ్మెల్సీ శ్రీ ఇందుకు రఘురాజు, ఏ. ఎస్. వెంకట్రావు, డాక్టర్ ఎస్ వి సత్య శేఖర్ చేతులు మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు.

## మత సామ్రాష్యానికి ప్రత్యేక పండుగ రంజాన్




**గుంతకల్లు మార్చి 31 (ప్రజా జ్యోతి):** రంజాన్ సందర్భంగా నెల రోజులపాటు ముస్లింలు కటోర ఉపవాస దీక్షలో పాటించడం గొప్ప వరంగా భావిస్తారని మత సామ్రాజ్యానికి ప్రత్యేకగా రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఇన్సాఫ్ కమిటీ ఇన్చార్జ్ ఎస్ఎండి గౌస్ పిలుపునిచ్చారు ఆదివారం సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎండి గౌస్ మాట్లాడుతూ ప్రజల మధ్య మత సామ్రస్యానికి ప్రత్యేకంగా సోదర స్నేహ బాంధవ్య భావాన్ని పెంపొందించాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు రంజాన్ పండుగ ముస్లింల ప్రాధాన్యతాకే కాకుండా సమస్త ప్రజానికం ఆయువు ఆరోగ్యాలతో పాటు ఆర్థికంగా ఎదుగుదలతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెదజల్లాలని రంజాన్ పండుగ సందర్భంగా భగవంతుని వేడుకుంటూ ప్రార్థన రూపంలో వేడుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు తదుపరి పండుగల భాగంగా జరుపుకొను బాసిఖుబ్దా రోజున ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు సంయుక్తంగా వివిధ ప్రాంతాల దర్గా ల దగ్గరకు వెళ్లి అక్కడ విశిష్టంగా ప్రార్థనలతో సేవలు చేపట్టడం అనావాహితీ అన్నారు సదరు అనావాయితీలో ప్రతి ఒక్కరూ అప్రమంతంగా ఉంటూ ప్రమాదాలకు చోటు ఇవ్వకుండా ప్రయాణ భద్రత నియమాలు పాటిస్తూ క్షేమంగా పిల్లలకు చేరుకోవాలని కోరారు సదురు దర్గాలకు విచ్చేయుచున్న భక్తాదులకు ప్రజలకు వారి రక్షణకు గాను పోలీసు అధికారులు పద్ధతులను కట్టుదిద్దము చేస్తూ విధులను నిర్వహించాలని పోలీస్ శాఖ కు సంబంధించిన ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు అదేవిధంగా పట్టణంలో అన్ని ముస్లిం కమిటీ సభ్యులు రోజా ఉన్న వారందరికీ తెల్లవారుజామున సారి ఏర్పాటు చేసుకునేందుకు వారందరికీ ఇన్సాఫ్ కమిటీ ఇన్చార్జ్ ఎస్ఎండి గౌస్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ కొట్టాల ఉమ్మర్ భాష దౌలా షబీర్ డైమండ్ నూర్ ఫర్హాన్ పాల్గొన్నారు.

## ఘనంగా కెనరా బ్యాంక్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు.



**మార్చి 31 ట(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** కెనరా బ్యాంక్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను తిరుచానూరు, కెనరా బ్యాంక్ బ్రాంచ్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి సర్కిల్ కార్యాలయం జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మిథంతయ్య మాట్లాడుతూ కెనరా బ్యాంక్ గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాలు పంచుకోవడం చాలా సంతోషకరంగా ఉందని హార్షం వ్యక్తం చేశారు. దేశం ప్రగతి పథంలో నడవడానికి కెనరా బ్యాంక్ ఎల్లవేళలా తన వంతు సేవలను అందిస్తోందని కొనియాడారు. బ్యాంకింగ్ రంగంలో అదునాతనమైన టెక్నాలజీని అందిపుచ్చుకొని ఎప్పటికప్పుడు ప్రజలకు మెరుగైన సేవలందించడంలో కెనరా బ్యాంక్ అగ్రగామిగా కోనసాగుతోందని కితాబిచ్చారు. సామాన్యులకు సైతం బ్యాంకింగ్ సేవలను అందించడంలో కెనరా బ్యాంక్ తనకంటూ ప్రత్యేకమైన ముద్రను వేసుకుందని కొనియాడారు. అంతకుముందు కెనరా బ్యాంక్ వారి పాత ఖాతాదారులను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సర్కిల్ కార్యాలయం డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.నరసింహమూర్తి, డిప్యూటీ జనరల్ మేనేజర్, తిరుపతి సర్కిల్ కార్యాలయం రవీంద్ర కుమార్ అగర్వాల్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తిరుపతి రీజనల్ ఆఫీస్ టి.నాగరాజారావు,తిరుచానూరు బ్యాంక్ మేనేజర్ వెంకట సందీప్, తదితర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు తరలివెళ్లిన బీసీ శ్రేణులు

**ప్రత్యేక రైలుజెండా ఊపి ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్ :** ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు సోమవారం హైదరాబాదు నుండి ప్రత్యేక రైలు ద్వారా వేలాదిగా బీసీ శ్రేణులు తరలివెళ్లారు. హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరిన ప్రత్యేక రైలుజెండా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఊపి ప్రారంభించారు.

# నాగసముద్రం నాగేంద్ర భౌతికాయానికి నివాళులర్పించిన కేఎల్ స్వామి దాస్

**గుంతకల్లు మార్చి 31 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఉద్యమంలో గుంతకల్లు మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన నాగ సముద్రం నాగేంద్ర శనివారం రాత్రి ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. నాగసముద్రం నాగేంద్ర మరణ వార్త విని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ నాగసముద్రం నాగేంద్ర గృహానికి వెళ్లి వారి భౌతిక గాయానికి నివాళుల ర్పించడం జరిగింది. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసినారు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ నాగసముద్రం నాగేంద్ర మృతి వారి కుటుంబానికి, మాదిగ దండోరా సంఘానికి ఆయన లేని లోటు తీరనిది అంటూ,, ఎస్సీ వర్గీకరణ కోసం గుంతకల్లు మండలంలో అన్ని గ్రామాలు తిరుగుతూ మాదిగ దండోరా సంఘమును బలోపేతం చేస్తూ ఎంఆర్పి ఎస్ కు వర్గీకరణకు తనవంతు చురుకైన పాత్ర పోషించి మండలంలో గుర్తింపు తెచ్చుకున్న మండల ప్రధాన కార్యదర్శి నాగసముద్రం నాగేంద్ర ఆయన చేసిన సేవలు కు మాదిగ జాతి తరపున ఉద్యమ నమస్కార ములు తెలుపుతూ,నాగస ముద్రం నాగేంద్ర కుటుంబానికి ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా సంఘము అండగా ఉంటుందని, అతి చిన్న వయసులో మృతి చెందిన నాగసముద్రం నాగేంద్ర కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉరవకొండ తాలూకా చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ మాదిగ,గుంతకల్ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ, వై. టీ.. చెరువు శ్రీరాములు మాదిగ,వైటీ చెరువు స్టోర్ డీలర్ చెన్నప్ప మాదిగ, ఎన్ వెంకటం పల్లి ఓబులపతి మాదిగ, నాగసముద్రం గ్రామ కమిటీ నాయకులు నాగేష్ మాదిగ, దేవేంద్ర మాదిగ,లాలప్ప మాదిగ,పక్కిరప్ప మాదిగ, ఆంజనేయులు మాదిగ, సూర్యనారాయణ మాదిగ, తపిలే లాలెప్ప మాదిగ, మల్లికార్జున మాదిగ,గ్రామ ప్రజలు నాగసముద్రం నాగేంద్ర మృతికి నివాళులు జోహార్లు అర్పించడమైనది.



# విభేదాలకు తావు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తాం







**తూర్పు గోదావరి జిల్లా,తాళ్లపూడి మండలం,మార్చి31, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో ఇటీవల జనసేన పార్టీ నాయకులు అత్యవసర సమావేశం జరిగిన విషయం విధితమే.ఆ రోజు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జనసేన పార్టీ కొవ్వూరు ఇంచార్జ్ టీవీ రామారావు పాల్గొన్నారు. ఆ సమావేశంలో జనసేన నాయకులకు కార్యకర్తలకు కార్పొరేషన్ లోన్లు, మరియు ఇసుక ర్యాంప్ విషయంలలో జనసేన వాళ్లకి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని టీ.వీ. రామారావు ధ్వజమెత్తారు. దాని కారణంగా విషయం తెలుసుకున్న కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం కొవ్వూరులోని టీ.వీ. రామారావు నివాసంలో జనసేన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న స్థానికఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తో పలు అంశాలు చర్చించారు. 2024 ఎన్నికలలో జనసేన సపోర్టు వలనే ఇంతటి గొప్ప విజయం సాధించామని టీ.వీ. రామారావు గుర్తు చేశారు. ఎన్నికల అనంతరం టిడిపి నాయకులు జనసేన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని నియోజకవర్గ జనసైనికులు తమ విచారాన్ని వ్యక్తం చేశారు.ఇకపై జరిగే అన్ని అంశాలలోనూ జనసైనికులను కలుపుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఇదే అంశంపై విభిన్న రీతిలో టీవీ ఆర్. ఎమ్మెల్యే ముప్పిడి తో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం నియోజకవర్గంలో జన సైనికులను కలుపుకుంటూ ముందుకు సాగుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# ముస్లింల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**మార్చి 31 (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి :** ముస్లింల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈద్గా మైదాన సమస్యను సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈద్గా మైదానంలో సోమవారం జరిగిన రంజాన్ ప్రార్థనల్లో ముస్లీం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రార్థనలు అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ దివ్య ఖురాన్ అవతరించిన నెల కావడంతో ముస్లీంలకు రంజాన్ నెల ప్రత్యేకమైనదన్నారు. క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావన కలయిక రంజాన్ నెలని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇమామ్ లు, మౌజన్ లకు నెలకు ఐదు వేలు, పదివేల రూపాయులు అందిస్తోందని ఆయన తెలిపారు. అలాగే మసీదుల నిర్వహణ కోసం ఐదు వేల రూపాయలను ఇస్తోందని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం ముస్లీంలను ఓట్ బ్యాంక్ గానే చూసిందని ఆయన ఆరోపించారు. ఈద్గా మైదాన వివాద పరిష్కారానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వక్ఫ్ బిల్లుకు ముస్లీం పెద్దలు సూచించిన సవరణలను ప్రధాని మోది దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ల తీసుకెళ్ళే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు మబ్బు దేవనారాయణ రెడ్డి, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్య , డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, కార్పోరేటర్లు ఎస్ కే బాబు, వరికుంట్ల నారాయణ, ఈద్గా కమిటీ చైర్మన్ ఎస్ఎండి రఫీ,మహబూబ్ బాషా, మహేష్ యాదవ్, మునిశేఖర్ రాయల్, జనసేన నాయకులు రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్, జీవకోన సుధా, బాబ్జీ, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు మార్చి 31 (ప్రజా జ్యోతి):** రంజాన్ పండుగ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు గుమ్మనూరు శ్రీనివాసులు స్థానిక ఈద్గా మసీదు నందు నమాజ్ లో పాల్గొని ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మరియు నియోజకవర్గం వ్యాప్తంగా వున్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు మనమంతా సోదర భావం తో కలిసిమెలిసి ఉండాలని కూటమి ప్రభుత్వం లో ముస్లిం సోదరులకు అంతా మంచే జరుగుతుంది అని ఇప్పుడు కూడా గుంతకల్లులో ముస్లిం సోదరులు భూ సమస్య గురించి తనకు మెమోరాండం సమర్పించడం జరిగిందని,కచ్చితంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి కి తీసుకెళ్లి సమస్య పరిష్కా రం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ, మండలం ముస్లిం సోదరులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆనందోత్సవాలతో రంజాన్ పర్వదినాన్ని జరుపుకున్న ముస్లిం సోదరులు ,



**తూర్పుగోదావరిజిల్లా, తాళ్లపూడి మండలం,మార్చి31, ప్రజా జ్యోతి న్యూస్** ముస్లిం సోదరులు నెల అంతా ఎంతో పవిత్రం గా ఉపవాసాలు ఆచరిస్తూ ప్రార్థన చేస్తూ ఈరోజు తో నెల పూర్తి కావడంతో అధ్యక్షులు సర్దార్ అధ్యక్షతన హిమామ్ (గురువులు) ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు ఆచరించడం జరిగింది ఉదయం 9 గంటలకు మస్జీద్ నుండి జమాత్ సభ్యులందరూ తక్బీర్ చెప్పుకుంటూ ఈద్గానందు చేరి భక్తిశ్రద్ధలతో నమాజ్ ఆచరించారు వేగేశ్వరపురం గ్రామ మసీదులో ముస్లిం సోదర, సోదరీమణులు ఉపవాసాలు ముగిసి ఉండడంతో రంజాన్ సందర్భంగా ప్రార్థన నిర్వహించి, సేమియాను పంచి నోటిని తీపి చేస్తూ ఈద్ ముబారక్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇనూర్ వేగేశ్వరపురం ప్రెసిడెంట్ కుదన్, ట్రెజరీ అమునల్లహ్, సెక్రటరీ ఎండి గఫూర్, ఎస్.కె జి షరీఫ్, ఇస్మాయిల్, సయ్యద్ బజీద్, అరిఫ్, అరాఫత్ పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం సిఐ సునీల్ కుమార్



**మార్చి 31 (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరులోని శ్రీ పద్మావతి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సమాజ సేవా సమితి అనుబంధమైన పద్మావతి ఆర్యవైశ్య యువకిరణాలు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి తిరచానూరు సి.ఐ. సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ముందుకు వచ్చి ఇలాంటి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రక్తదానం చేయడం ద్వారా మరో మనిషి జీవితాన్ని కాపాడుతాంని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్య సమస్యలు ముందుకు గుర్తించి తగిన చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్య వంతుగా జీవించాలని కోరారు. అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని ఒత్తిడి అదిమించడంతో యోగా ధ్యానం వంటి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సమాజ సేవా సమితి అధ్యక్షులు సతీష్, ట్రెజరర్ రవిచంద్రగుప్త ,కార్యదర్శి సతీష్ కుమార్ , యువ కిరణాలు అధ్యక్షులు కళ్యాణ్ కార్యదర్శి సాయిరాం కోశాధికారి అనుదీప్ , మహిళా విభాగం నుండి అపర్ణ, ఇందిర, కుమారి, రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ లోనే 'నిసార్' ప్రయోగం.

**మార్చి 31,( ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** ఇస్రో, నాసా సంయుక్తంగా జూన్ మొదటి వారంలో నిసార్(నాసా ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్) శాటిలైట్ను ప్రయోగించనున్నాయి. షార్ నుంచి జి ఎస్ ఎల్ వి ఎఫ్-16 ద్వారా 2,800 కేజీల ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. ఇది పూర్తిగా రిమోట్ సెన్సింగ్ శాటిలైట్. 12 రోజుల్లో భూగోళాన్ని మ్యాప్ చేయగలదు. పర్యావరణం, మంచు ద్రవ్యరాశి, సముద్ర మట్టం పెరుగుదల, భూకంపాలు, సునామీలపై డేటాను అందిస్తుంది



# మడ్డువలస ద్వారా వాండ్రంగి గ్రామానికి సాగునీరు అందిస్తా





**సమస్యల పరిష్కారానికే మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం**
**ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు**

**జి సిగడాం ,ప్రజా జ్యోతి న్యూస్:** ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యల పరిష్కారానికే మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు అన్నారు. జి సిగడాం మండలం వాండ్రంగి గ్రామ మాజీ సర్పంచ్ బూరాడ వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సందర్భంగా బూరాడ వెంకట రమణ , స్థానిక సర్పంచ్ సాకేటి నాగరాజు , సనపల త్రినాథ రావు , పలువురు నాయకులు ,గ్రామ పెద్దలు ఎమ్మెల్యే కు గజ మాలతో స్వాగతం పలికి శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం రూ. 56 లక్షలతో నిర్మించిన నూత రోడ్డు , సచివాలయం భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఏ సమస్యా వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి కొద్ది నెలల్లోనే ప్రజా సమస్యలను పరిష్కరించడం తో కూటమి పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే తన ప్రధాన ధ్యేయమని , త్రాగునీరు , సాగునీరు , సీసీ రోడ్లు నిర్మాణాలతో ప్రతీ గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తన అభిమతమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా సాగునీరు అందక రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మడ్డువలస ద్వారా సాగునీటికి పరిష్కారం కల్పించాలని ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బూరాడ వెంకట రమణ పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎన్.ఈ.ఆర్ తాను ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క మాటను నెరవేరుస్తానని ,త్వరలోనే మడ్డువలస ద్వారా వాండ్రంగి గ్రామానికి సాగునీరు అందిస్తానని తెలిపారు. వాండ్రంగి గ్రామం తనకి దత్తత గ్రామం వంటిది అని పేర్కొన్నారు. ఈ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కుమారాపు రవి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మీసాల రవి , బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పైడి విష్ణు , బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వర్ రావు ,విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు , ఎచ్చెర్ల మండల పార్టీ అధ్యక్షులు బెందు మల్లేష్ , మాజీ ఎంపీపీ బాల బొమ్మ వెంకటేశ్వర్లు , జిల్లా కార్యదర్శి భూపతి అర్జున్ ,రిటైర్డు ఉపాధ్యాయులు పొగిరి జగన్నాథం ,బాషు మాష్టారు, కూటమి నాయకులు , కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## నాగూర్ కాలనీలో మిన్నంటిన రంజాన్ సంబరాలు...





**మార్చి 31 (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం పంచాయతీ నాగూర్‌కాలనీలో రంజాన్ సంబరాలు మిన్నంటాయి. రంజాన్ పర్వదిన వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా గ్రామస్తులు శివార్ల నుంచి పువ్వులు చల్లి, బాణాసంచా పేల్చుతూ తమ భుజాలపై ఎత్తుకుని మసీదు వరకు తీసుకువెళ్లారు. గ్రామానికి మైనారిటీ సోదరులు మోహిత్ రెడ్డిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ముస్లీం సోదరులు తమ దైన శైలిలో తలకు టోపీపెట్టి భుజంపై రుమాలు వేసి మసీదులోనికి ఆహ్వానించారు. ప్రత్యేక ప్రార్థనలు చేసిన తరువాత చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ అధ్యక్షులు కరమల వల్లీ ఇంట విందుకు హాజరయ్యారు. తనతో పాటు వచ్చిన పార్టీ నేతలు, అభిమానులు అందరికీ కూడా అక్కడే విందు ఏర్పాటు చేయడంతో గ్రామంలో సందడి నెలకొంది. అనంతరం అదే పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు శివ ఇంటికి వెళ్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారి ఆతిథ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు మాదవరెడ్డి, యశోద, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, భూను ప్రకాష్‌రెడ్డి, గణపతిరెడ్డి, చిన్నియాదవ్, సెల్వం, కోటి, వెంకటరమణ, రాజ, మన్నూరు శివలతో పాటు స్థానిక మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్ట బందోబస్తు..







**జిల్లా ఎస్పీ తుషార్ డూడి..**
**సీఎం పర్యటన బందోబస్తు విధులు సమర్థవంతంగా నిర్వహించాలి..**
**పోలీసు అధికారులు సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి..**
**సీఎం పర్యటన కోసం 904 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు..**
**విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించం..**

**బాపట్ల, మార్చి 31 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ముఖ్యమంత్రి జిల్లా పర్యటన కోసం 904 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ సోమవారం చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీసులకు బ్రీఫింగ్ నిర్వహించారు. బందోబస్తు విధులను సెక్టార్ల వారీగా విభజించారు. మ్యాప్ ను చూపుతూ సంబంధిత సెక్టార్లలో పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించవలసిన విధులు గురించి దిశ నిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ అధికారులను సిబ్బందిని సెక్టార్ల వారీగా వారికి కేటాయించిన ప్రదేశాలలో వెళ్ళమని స్వయంగా సిఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసేందుకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్నగంజాం మండలం పెదగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం గ్రామంకు విచ్చేయనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా మొత్తం 904 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీరిలో ఒకరు అడిషనల్ ఎస్పి, ఏడుగురు డిఎస్పీలు 27 మంది సిఐలు 67 మంది ఎస్సైలు ఉన్నారన్నారు. మొత్తం బందోబస్తు ను 11 సెక్టర్లుగా విభజించినట్లు చెప్పారు. బందోబస్తు విధులు పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన సమయానికి విధులకు హాజరుగా ఉండాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ప్రజా ప్రతినిధులను కలుస్తారని, అనంతరం లబ్ధిదారుల గృహాలకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. స్థానికంగా ఉన్న దేవాలయానికి వెళ్లి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజా వేదిక వద్దకు వస్తారని తెలిపారు. ఆ ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీసులు కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక వద్ద, పార్కింగ్ ప్రదేశాలలో, ట్రాఫిక్ దారి మళ్లించే ప్రదేశాలలో, ఇతర ముఖ్యమైన విధులు నిర్వహించే సంబంధిత అధికారులకు భద్రతాపరమైన అంశాలపై పలు సూచనలు చేశారు. రోప్ పార్టీ, రూఫ్ టాప్, ట్రాఫిక్ విధులు చాల కీలకమని, ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రవేశ మార్గాలలో ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలన్నారు. సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు సమయానికి నీరు, ఆహారం అందేవిధంగా చూసుకోవాలన్నారు. పోలీసు సిబ్బందికి వాటర్ బాటిళ్లు (లేదా) ప్యాకెట్లు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలని సూచించారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె, సీసీఎస్ డిఎస్పీ లు రామాంజనేయులు, మోయిన్, శ్రీనివాసరావు, జగదీష్ నాయక్ లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై లోకాభి రాముడు





మార్చి 31 (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం రాత్రి స్వామివారు గరుడ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ ముఖ్యమైనది. గరుత్మంతుడే శ్రీమహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడ సేవ విశిష్టమైనది. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బూరి మణికంఠ కుటుంబానికి సువ్వారి పరామర్శ



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం, చీడివలస గ్రామం బూరి దుర్గారావు కుమారుడు ( మణుకంఠ వయసు 20 సంవత్సరాలు ) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఇటీవల మరణించారు. ఈ విషయం తెలిసిన ఆమదాలవలస ఇండిపెండెంట్ అభ్యర్థి సువ్వారి గాంధీ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈయనతో పాటు బూరి లక్ష్మంనాయుడు, పోతురాజు సూర్యారావు,విజయ్, ముల్లు ధర్మ,కొల్లివలస శివ,వై గోపాల్, మోహన్ చౌదరి, కె ప్రశాంత్,రాజారావు సిహెచ్ మోహన్, పి ధనుంజయ్,సి.హెచ్ జనార్ధన్,రాము ఉన్నారు

# యువత భరోసా కు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు చర్యలు..

**మంత్రి కొల్లు పార్థసారథి..**
**నేడు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు..**

**బాపట్ల, మార్చి 31 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు యువత భరోసా కోసం 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల,గృహ నిర్మాణ శాఖ మంత్రి మరియుజిల్లా ఇన్ చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సోమవారం చిన్నగంజాం మండలం కొత్తగొల్ల పాలెం గ్రామం లో ఏర్పాట్లను మంత్రి గొలుసుపార్థసారథి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రభుత్వం బాధ్యతతో పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 64లక్షల పెన్షన్లను ప్రతినెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో పంపిణీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు 3వేల నుంచి4వేల రూపాయలకు ప్రభుత్వ వచ్చిన నెలలోనే పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచడానికి 5 సంవత్సరాలు పట్టిందని ఆయన సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం పెంచడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారనిఅన్నారు. ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు . గత ప్రభుత్వాలు అప్పులు కట్టలు కట్టలు చేసినప్పటికీ తమ ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధి సంక్షేమ సంక్షేమ పథకాలు ఎక్కడా ఆగ కుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు, చీరాల శాసనసభ్యులు ఎం. ఎం. కొండయ్య, బాపట్ల శాసన సభ్యులువేగేశన నరేంద్రవర్మ, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా మైదానంలో నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులు



**బద్వేల్ మార్చి 31 (ప్రజా జ్యోతి న్యూస్)** నేడు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు లో ఉన్న ఈద్గా మైదానం లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరుపుకున్నారు. 30 రోజుల ఉపవాసాల అనంతరం రంజాన్ పండుగను నేడు ఘనంగా జరుపుకుంటారు. మత ప్రవక్త వారికి దైవ సందేశం అందించారు. అనంతరం వారు ఒకరికీ ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# విద్యుత్ షాకులు పేరుతో పుస్తకం ఆవిష్కరించిన సిపిఎం నేతలు.

**బద్వేల్ మార్చి 31 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారాన్ని తక్షణమే ఆపకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ తెలిపారు. సోమవారం బద్వేల్ సుందరయ్య భవన్ సిపిఎం పార్టీ కార్యాలయంలో విద్యుత్ షాకులు పేరుతో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బద్వేల్ పట్టణ కార్యదర్శి కే శీనుమాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులకు కత్తెరవేసే టైం ఆఫ్ డే టార్ఫ్ విధానాన్ని చిరు వ్యాపారులకు సైతం అమలు చేస్తామని ప్రకటించడం దారుణమని ఆయన తీవ్రంగా విమర్శించారు. రోజు వారీ డిమాండ్ ను బట్టి చార్జీలు విధించే ఈ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడానికి ఈఆర్సి అనుమతించడం దారుణమని ఆయన అన్నారు.

సోలార్ విద్యుత్తు యూనిట్ 1.99 కి టెండర్లు పడిన రోజుల్లో సేకీతో 2.49 రూపాయలకి కొంటామని ఒప్పందం చేసుకోవడం సరైనది కాదన్నారు. సెకీ తో ఒప్పందం చేసుకోవడాన్ని తొలి నుండి సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు.

సెకితో ఒప్పందం వల్ల 25 ఏళ్ల పాటు రాష్ట్ర ప్రజలు లక్ష కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని ఇది మోయలేని భారం అవుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ అమర్చే కాంట్రాక్ట్ను అదానికి కట్ట పెట్టారని ఆయన విమర్శించారు. ఆదాని కంపెనీ 59, 21, 344 మీటర్లను బిగించాల్సి ఉందన్నారు.




ఈ విధానాన్ని అనుమతించొద్దని సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసిందన్నారు.

ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని, సేకీ ఒప్పందాలు రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ఆందోళనలో ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని.

పి మోక్షమ్మ. నాగబాబు. శివ. రాయప్ప. శాఖ కార్యదర్శులు సుబ్బరాయుడు. కొండయ్య. పార్టీ సభ్యులు జి.నాగార్జున. పి శ్రీనివాసులు. జీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి సూచికల అమలుకు జిల్లా స్థాయిలో 40 మంది ఎంపిక..

జిల్లా కలెక్టర్ ప్రశాంతి..

ఇప్పటికే గుర్తించిన 700 మంది సచివాలయం సిబ్బంది..

ఆసక్తి కలిగిన వారు నేరుగా సిపివో కు దరఖాస్తు చేసుకునే అవకాశం..

పనితీరు, బాధ్యతల నిర్వహణ ఆధారంగా ఎంపిక..

**రాజమహేంద్రవరం, మార్చి 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** విజన్ 2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన 10 ప్రాధాన్యత అంశాలను గుర్తించి రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ను జిల్లా, నియోజక వర్గ స్థాయిలో అమలు చెయ్యాడానికి ఐదు మంది చొప్పున సచివాలయ సిబ్బంది ని నియమించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలోని మెరుగైన పనితీరు



కలిగిన 700 మంది సిబ్బందిని రాష్ట్ర స్థాయిలో గుర్తించినట్లు చెప్పారు. ఆయా వివరాలను మండల ప్రజా అభివృద్ధి అధికారులకి తెలిపినట్లు పేర్కొన్నారు. ఆయా జాబితా ఆధారంగా ప్రాధాన్యత కార్యక్రమాలు జిల్లా అభివృద్ధి మరింత సమర్థవంతంగా చేపట్టి దిశలో ఆసక్తి చూపించిన సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లా కేంద్రం గా 5 మంది , నియోజక వర్గ స్థాయిలో ఐదు మంది చొప్పున మొత్తం 40 మంది ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ 15 మంది ముందుకు వచ్చినట్లు, మొత్తం దరఖాస్తులను పరిశీలించి విధులను కేటాయించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే గుర్తించిన 700 మంది సిబ్బంది ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన సచివాలయ సిబ్బంది నేరుగా సిపివో కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధి సూచికలు ఆధారంగానే క్షేత్ర స్థాయిలో సిబ్బంది విధులను బాధ్యతలని చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లా నోడల్ అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, సాంకేతిక పరమైన అంశాలపై జిల్లా అభివృద్ధి అధికారి వ్యవహరిస్తారని కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ఆయా సిబ్బంది ఆసక్తి, ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేయడం లో నిబద్ధతను పరిశీలించే విధానం లో ఇంటర్వ్యూలు నిర్వహించి, ఏప్రియల్ మొదటి వారం చివరి వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా భారీ ర్యాలీ..

జంగారెడ్డిగూడెం బోసు బొమ్మ సెంటర్లో మానవహారం..

బస్టాండ్ సెంటర్లో కొవ్వొత్తులతో ప్రదర్శన..



**జంగారెడ్డిగూడెం, మార్చి 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి లో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా జంగారెడ్డిగూడెం లో సోమవారం మండలంలోని పలు క్రైస్తవ సంఘాలు భారీ ప్రదర్శన నిర్వహించాయి. మృతి చెందిన ప్రవీణ్ పగడాల చిత్రపటాలతో క్రైస్తవ సోదరులు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం బోసు బొమ్మ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోసు బొమ్మ సెంటర్లో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. సుమారు 40 నిమిషాల పాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా మానవహారంలో పలువురు పాస్టర్లు ప్రవీణ్ పగడాల మృతి ని ఖండిస్తూ ప్రసంగించారు. ఈ ఘటనపై న్యాయం జరగాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులంతా బస్టాండ్ వరకు ప్రదర్శనగా వెళ్లి అక్కడ కొవ్వొత్తులతో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి పాస్టర్లు, క్రైస్తవ సోదరులు సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన కుటుంబాలను పరామర్శించిన పేడాడ రామ్మోహన్





**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** బూర్జ మండలం పెద్దలంకాం, చీడివలస, టి ఆర్ రాజుపేట గ్రామాలకు చెందిన జనసేన కుటుంబాలను ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు పరామర్శించారు. మృతికి గల కారణాలను ఆయా కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆ కుటుంబానికి జనసేన పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో బూర్జ మండల ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, జనసేన నాయకులు తోట అప్పలరాజు, కేత సాయికుమార్, అనుసూరి మన్మధరావు, ఏనుగుతల రాంబాబు, పల్లి తవిటి నాయుడు, సంతోష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అవార్డును అందుకున్న పి వి రావు మాల మహానాడు అధ్యక్షులు గుమ్మాపు సూర్య వరప్రసాద్ రావు.



పాలకొల్లు మార్చి 31 ప్రజాజ్యోతి న్యూస్ : ఆదివారం ఒంగోలు జిల్లా,టంగుటూరిలో అర్ పి ఐ రిపబ్లిక్ అండ్ ఇండియా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం జే ఏ సి రాష్ట్ర అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా ఏర్పాటు చేసిన ఉగాది పురస్కారంలో డా.బి.ఆర్.అంబేద్కర్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగినది.కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 23 జిల్లా ల నుంచి మాల ఉద్యమ నాయకులు పాల్గొన్నారు, నిరంతరం ఎస్సి వర్గీకరణ కోసం మరియు మాలల అభివృద్ధి కోసం, హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే మాల నాయకులను అవార్డు,మెడల్,సర్టిఫికెట్ ఇచ్చి సత్కరించారు. ఇదే కార్యక్రమంలో భాగంగా పివి రావు రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు గుమ్మాపు సూర్య వరప్రసాద్ రావుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డును ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డును అందుకున్న గుమ్మాపు సూర్య వరప్రసాదరావు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, అంత మాత్రమే కాకుండా తన జాతి పట్ల మరింత అంకిత భావం కలిగి పట్టుదలతో పనిచేసి తన జాతి బిడ్డలను రక్షించడానికి అలుపెరగని పోరాటం చేయాలనే కసి పెరిగిందని అన్నారు. అంతేకాకుండా తన జాతి ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను పరిష్కరించడానికి పోరాటం చేయడానికి ఈ అవార్డు ప్రతి ఒక్కరికి ఉత్సాహాన్ని ఇస్తూనే తమ బాధ్యతను అనుక్షణం గుర్తొస్తుంది అన్నారు.

## హేమంత్ కుటుంబాన్ని పరామర్శించిన అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు



**ప్రజాజ్యోతి న్యూస్ /జీలుగుమిల్లి** బ్రెయిన్ క్యాన్సర్ తో మృతి చెందిన వెంకటలక్ష్మి కుటుంబాన్ని అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. జీలుగుమిల్లి మండలం వంకవారి గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ తెల్లం దుర్గారావు, కుమారుడు తెల్లం హేమంత్ రాజ్ సతీమణి వెంకటలక్ష్మి ఇటీవలే బ్రెయిన్ కాన్సర్ తో మృతి చెందింది.ఈ రోజు నివాసం వద్ద పెద్ద కర్మ కార్యక్రమం నిర్వహించారు .అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వారి కుటుంబాన్ని పరామర్శి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతుల లక్ష్మణ్, జీలుగుమిల్లి మీడియా, బొంతు వెంకట రామారావు,నక్క శ్రీనివాసరావు, ప్రసాద్ ,బెంజి ,కడిమి సాయి ,కూరాకుల రామాంజనేయులు, జెయంతి, బొంతు రాంబాబు, తదితరులు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు .

## హీరో సప్తగిరిని కలిసిన వీరాభిమాని



**మార్చి 31, (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** ఇటీవల విడుదలైన హీరో సప్తగిరి సినిమా పెళ్ళికాని ప్రసాద్ మూవీ హిట్ అయిన విషయం విదితమే.ఈ నేపద్యంలో ఓ ప్రైవేట్ హొటల్లో ఈరోజు సప్తగిరి వీరాభిమాని మిట్టపల్లి బ్రహ్మానందం రెడ్డి కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా హీరో సప్తగిరి మాట్లాడుతూ ఇంతటి అభిమానాని కురిపించిన బ్రహ్మానంద రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే తన తదుపరి సినిమాలలో బ్రహ్మానంద రెడ్డి కుటుంబ సభ్యుడైన జేజి రెడ్డికి మంచి అవకాశం కల్పిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## గంధం బోసు పిల్లలను ఆదుకోవడానికి బిజెపి ముందు వచ్చింది.

జిల్లా ప్రధాన కార్యదర్శి- ప్రసాద్.

జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు.




**(ప్రజాజ్యోతి న్యూస్) /జీలుగుమిల్లి** జీలుగుమిల్లి మండలం తాటియకుల గూడెం గంధం బోసు భార్య అకాల మృతి చెందడంతో వీధిని పడ్డ పిల్లలును ప్రభుత్వం ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జీలుగుమిల్లి మండలం హామీ చేస్తుంది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి వెంకటలక్ష్మి, భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాస్తి ప్రసాద్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు తీర్మానం చేశారు. గంధం బోసు అత్యాయత్నం కేసులో భార్య శాంతి కుమారుని రిమాండ్ ఖైదీగా విధించారు. ఏలూరు జిల్లా జైల్లో రిమాండ్ లో ఉన్న మహిళకు ఖైదీ అనుమానాస్పద స్థితిలో ఆదివారం మృతి చెందినట్లు జీలుగుమిల్లి మండలంలోని తాటి ఆకలి గూడెం గ్రామంలో కలకలం రేపింది. పోలీస్ కస్టడీలో ఉన్న రిమాండ్ ఖైదీ పోలీస్ గదిలో ఉరేసుకొని చనిపోవడం సర్వత్ర విమర్శలకు తావిస్తున్నట్లయితే, వారి ఇరువురు పిల్లలు రోడ్డుమీద పడడంతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. దిక్కులేని పక్షులకు మారిన ఆ పిల్లలను చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పు ఒప్పులను పక్కనపెట్టి ప్రభుత్వం వారిరువురికి తగు న్యాయం చేయటం కోసం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుంది. ప్రభుత్వం వారు దత్త తీసుకొని భవిష్యత్తు ప్రణాళిక నిర్ణయించాలని భారతీయ జనతా జీలుగుమిల్లి మండలం మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, ప్రధాన కార్యదర్శిలు పులుగు సుబ్బారెడ్డి, ఎన్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఆదుకుంటామని అన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com